"మధురమైన పిల్లలూ - మీరు ఎవరినైతే ఈ రోజు వరకు మహిమ చేస్తూ వచ్చారో, వారే ఇప్పుడు మీ ముందు హాజరై ఉన్నారు, అందుకే సదా సంతోషములో నాట్యము చేస్తూ ఉండండి, ఏ విషయానికి సంబంధించిన దుఃఖము ఉండకూడదు"

ప్రశ్న:- పురుషార్థీ పిల్లలు తమ హృదయములో ఏ చెకింగ్‌ను తప్పకుండా చేసుకుంటారు?

జవాబు:- ఇప్పటివరకు ఆత్మనైన నాలో చిన్న-చిన్న ముళ్ళు ఏవీ లేవు కదా? కామమనే ముల్లు అన్నింటికంటే తీవ్రమైనది. క్రోధమనే ముల్లు కూడా చాలా చెడ్డది. దేవతలెప్పుడూ క్రోధితులు అవ్వరు. అందుకే మధురమైన పిల్లలూ, ఏదైనా ముల్లు ఉంటే, దానిని తొలగించి వేయండి. మిమ్మల్ని మీరు నష్టపరచుకోకండి.

పాట:- నీవే తల్లివి, తండ్రివి...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. అవినాశీ తండ్రితో సత్యాతి-సత్యమైన అవినాశీ వ్యాపారము చేయాలి. ఆ వ్యాపారముతో పాటు ఈ వ్యాపారానికి కూడా సమయము ఇవ్వాలి. జ్ఞాన గంగలుగా అయి అందరినీ పావనముగా తయారుచేయాలి.
2. బ్రాహ్మణ జీవితానికి ఆధారము 'మురళి', దానిని ప్రేమగా వినాలి మరియు వినిపించాలి. లోపల ఏదైనా ముల్లు ఉంటే దానిని తొలగించి వేయాలి. అవగుణాలను దానమివ్వాలి.

వరదానము:- దయా హృదయ భావన ద్వారా అపకారులపై కూడా ఉపకారము చేసే శుభ చింతక భవ

ఎవరు ఎటువంటి ఆత్మ అయినా కానీ, సతోగుణీ కావచ్చు, తమోగుణీ కావచ్చు, ఎవరు సంపర్కములోకి వచ్చినా కానీ అందరి పట్ల శుభ చింతకులుగా అనగా అపకారులపై కూడా ఉపకారము చేసేవారిగా అవ్వండి. ఎప్పుడూ ఏ ఆత్మ పట్ల ద్వేష దృష్టి ఉండకూడదు ఎందుకంటే వారు అజ్ఞానానికి వశమై ఉన్నారని, అవివేకులుగా ఉన్నారని మీకు తెలుసు. వారిపై దయ, జాలి, స్నేహము కలగాలి, ద్వేషము కాదు. శుభ చింతక ఆత్మ - వారిలా ఎందుకు చేసారని ఆలోచించదు, వారి కళ్యాణము ఎలా జరగాలి అని ఆలోచిస్తుంది, ఇదే శుభ చింతక స్థితి.

స్లోగన్:- తపస్యా బలముతో అసంభవాన్ని సంభవము చేసి సఫలతామూర్తులుగా అవ్వండి.

<u>అవ్యక్త ప్రేరణలు</u>

<u>పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి</u>

మీరు త్రికాలదర్శులైన కారణముగా ఆత్మ యొక్క సంపూర్ణ సహయోగాన్ని ఎదురుగా పెట్టుకుని, ప్రతి ఆత్మ యొక్క బలహీనతను పరిశీలించేటప్పుడు వారి బలహీనతను స్వయంలో ధారణ చెయ్యరు, వర్ణించరు. మీరు ఇతరాత్మల బలహీనత అనే ముల్లును కళ్యాణకారీ స్వరూపము ద్వారా సమాప్తము చేస్తారు. ముల్లుకు బదులుగా - ముల్లును కూడా పుష్పముగా చేస్తారు.

06-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు నేర్చుకోవడముతో పాటు టీచర్‌గా అయి నేర్పించాలి కూడా, ఈ చదువు ఈ అంతిమ జన్మ కోసం మాత్రమే, అందుకే మంచి రీతిలో చదువుకోండి మరియు చదివించండి"

ప్రశ్న:- సత్యయుగీ రాజధాని దేని ఆధారముగా స్థాపనవుతుంది?

జవాబు:- సంగమయుగ చదువు యొక్క ఆధారముతో స్థాపనవుతుంది. ఎవరైతే బాగా చదువుకుంటారో మరియు ఎవరిపైనైతే బృహస్పతి దశ ఉందో, వారు సూర్యవంశములోకి వస్తారు. ఎవరైతే చదువుకోరో, సేవ చేయరో, వారిపై బుధ దశ కూర్చుంటుంది, వారు బుద్ధూ (మంద బుద్ధి కలవారు) వలె ఉంటారు. వారు ప్రజల్లోకి వస్తారు. ఉన్నత ప్రజలు, నౌకర్లు మొదలైనవారంతా ఈ సమయములోని చదువు ఆధారముగానే తయారవుతారు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఇప్పుడు టాకీ నుండి మూవీలోకి, మూవీ నుండి సైలెన్స్‌లోకి వెళ్ళాలి, అందుకే టాకీని (మాటలను) చాలా తగ్గించాలి. రాయల్టీతో చాలా నెమ్మదిగా మాట్లాడాలి.
2. జ్ఞానాన్ని అర్థం చేసుకున్న తర్వాత తీవ్ర పురుషార్థము చేసి సతోప్రధానముగా అవ్వాలి. స్మృతి చార్టును పెట్టుకోవాలి.

వరదానము:- ఈ లోకం యొక్క ఆకర్షణ నుండి ముక్తులై అవ్యక్త వతనములో విహరించే ఎగిరే పక్షి భవ

బుద్ధి రూపీ విమానము ద్వారా అవ్యక్త వతనము మరియు మూలవతనములో విహరించేందుకు ఎగిరే పక్షిగా అవ్వండి. బుద్ధి ద్వారా ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఎక్కడికి కావాలంటే అక్కడికి చేరుకోండి. మీరు ఎప్పుడైతే ఈ లోకం యొక్క ఆకర్షణ నుండి అతీతముగా ఉంటారో అప్పుడే ఇది జరుగుతుంది. ఇది సారములేని ప్రపంచము, ఈ సారములేని ప్రపంచముతో ఏ పనీ లేనప్పుడు, ఏ ప్రాప్తి లేనప్పుడు, అక్కడకు బుద్ధి ద్వారా వెళ్ళడాన్ని కూడా సమాప్తము చేయండి. ఇది రౌరవ నరకము, ఇందులోకి వెళ్ళాలన్న సంకల్పము మరియు స్వప్నము కూడా రాకూడదు.

స్లోగన్:- మీ ముఖము మరియు నడవడిక ద్వారా సత్యత యొక్క సభ్యతను అనుభవం చేయించడమే శ్రేష్ఠత.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

ఎవరైతే పరోపకార భావనతో సంపన్నముగా ఉంటారో, వారు సదా సంతుష్టమణి సమానముగా స్వయం కూడా సంతుష్టముగా ఉంటారు మరియు సర్వులను కూడా సంతుష్టపరిచేవారిగా ఉంటారు. అద్భుతమైన విషయమేమిటంటే ఆశ కోల్పోయినవారికి ఆశను కలిగిస్తారు, ఎవరిపట్లనైతే అందరూ నిరాశను చూపిస్తారో, అటువంటి వ్యక్తిలో లేక అటువంటి స్థితిలో సదా కొరకు వారి యొక్క ఆశాదీపాన్ని వెలిగిస్తారు. తమ ఉపకారమనే శుభభావనతో, స్నేహముతో, శక్తితో, మధురమైన మాటలతో, ఉల్లాస-ఉత్సాహాల సహయోగముతో నిరాశలో ఉన్నవారిని శక్తివంతులుగా తయారుచేస్తారు అనగా బికారిని చక్రవర్తిగా చేస్తారు.

"మధురమైన పిల్లలూ - ఆలస్యముగా వచ్చినా, వేగముగా పురుషార్థము చేసినట్లయితే చాలా ముందుకు వెళ్ళగలరు, ఇతరుల చింతను వదిలి మీ పురుషార్థములో నిమగ్నమవ్వండి"

ప్రశ్న:- మనుష్యమాత్రులెవ్వరూ చేయలేని ఏ కర్తవ్యము ఒక్క తండ్రిది మాత్రమే?

జవాబు:- మనుష్యులను దేవతలుగా తయారుచేయడము, వారిని శాంతిధామానికి, సుఖధామానికి యజమానులుగా చేయడము, ఈ కర్తవ్యము ఒక్క తండ్రిది మాత్రమే, దీనిని మనుష్యులెవ్వరూ చేయలేరు. సంగమములోనే మేము భగవానువాచ వింటాము అని మీకు నిశ్చయముంది. ఇప్పుడు స్వయంగా భగవంతుడే కల్పక్రితం వలె రాజయోగాన్ని నేర్పిస్తున్నారు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఎప్పుడైనా ఎవరైనా క్రోధము చేస్తే చాలా-చాలా శాంతిగా ఉండాలి. క్రోధము చేసేవారితో పాటు మీరు కూడా క్రోధము చేసేవారిగా అవ్వకూడదు. మాయ యొక్క ఏ తుఫానుతోనూ ఓడిపోకూడదు.
2. ఉదయముదయమే తండ్రిని స్మృతి చేయాలి, తమ సంపాదనను జమ చేసుకోవాలి. పవిత్రత యొక్క పక్కా రాఖీని కట్టుకోవాలి.

వరదానము:- తమ అవ్యక్త శాంత స్వరూపము ద్వారా వాతావరణాన్ని అవ్యక్తముగా చేసే సాక్షాత్ మూర్త భవ

ఎలాగైతే సేవ కోసం ఇతర ప్రోగ్రాములు తయారుచేస్తారో, అలా ఉదయము నుండి రాత్రి వరకు స్మృతియాత్రలో ఎలా ఉండాలి మరియు ఎప్పుడు ఉండాలి అన్న ఈ ప్రోగ్రామ్‌ను కూడా తయారుచేసుకోండి మరియు మధ్యమధ్యలో 2-3 నిమిషాల కోసం సంకల్పాల ట్రాఫిక్‌ను స్టాప్ చేయండి. ఎప్పుడైనా ఎవరైనా వ్యక్త భావములో ఎక్కువగా కనిపిస్తే వారికి చెప్పకుండానే మీ అవ్యక్త శాంత రూపాన్ని ఎలా ధారణ చెయ్యండంటే, వారు కూడా సూచన ద్వారానే అర్థం చేసుకోవాలి, దానితో వాతావరణము అవ్యక్తముగా ఉంటుంది, ప్రత్యేకత కనిపిస్తుంది మరియు మీరు సాక్షాత్కారము చేయించే సాక్షాత్ మూర్తులుగా అయిపోతారు.

స్లోగన్:- సంపూర్ణ సత్యతయే పవిత్రతకు ఆధారము.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

ఒకవేళ మీకు సహయోగులుగా ఉన్న సోదరీ-సోదరులు, పరివారములోని ఆత్మలు, ఎవరైనా అవివేకముతో లేక మొండితనముతో అల్పకాలిక వస్తువును సదాకాలిక ప్రాప్తిగా భావించి, అల్పకాలిక పేరు-ప్రతిష్ఠ-గౌరవాలను కోరుకుంటే లేక అల్పకాలిక ప్రాప్తి కోసం కోరికను పెట్టుకుంటే, అప్పుడు వారికి గౌరవాన్ని ఇచ్చి స్వయం నిర్మానులుగా అవ్వటము - ఇదే పరోపకారము. ఈ ఇవ్వటమే సదా కోసం తీసుకోవటము.

08-10-26 ప్రాతఃముర‌ళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఇప్పుడు మీరు శబ్దానికి అతీతంగా వెళ్ళాలి కావున నోటి ద్వారా 'శివ-శివ' అని అనవలసిన అవసరము కూడా లేదు"

ప్రశ్న:- ఒక్క తండ్రిని మాత్రమే సర్వశక్తివంతుడు, జ్ఞాన సాగరుడు అని అంటారు, ఇతరులను అలా అనరు - ఎందుకు?

జవాబు:- ఎందుకంటే ఒక్క తండ్రిని స్మృతి చేయడము ద్వారానే ఆత్మ పతితం నుండి పావనంగా అవుతుంది. కేవలం తండ్రి మాత్రమే పతితులను పావనంగా తయారుచేస్తారు, వేరే ఏ దేహధారి మనుష్యులు పావనంగా చేయలేరు. తండ్రి మిమ్మల్ని రావణ రాజ్యం నుండి ముక్తులుగా చేస్తారు. మీరు శివబాబా నుండి శక్తిని తీసుకుంటారు, ఎంత ఎక్కువగా స్మృతి చేస్తారో, అంత శక్తి లభిస్తుంది మరియు మాలిన్యం తొలుగుతూ ఉంటుంది.

పాట:- ఓం నమ: శివాయ...

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. మనసా-వాచా-కర్మణా ఎవరికీ దుఃఖమివ్వకూడదు. చెడు సంస్కారాలను తొలగించి ఇప్పుడు మంచి సంస్కారాలను ధారణ చేయాలి. ఏ వికర్మలు జరగకూడదు, దాని పట్ల అటెన్షన్ పెట్టాలి.
2. ఈ విచిత్రమైన డ్రామాలో తమ శ్రేష్ఠ భాగ్యాన్ని చూసుకుంటూ తమతో తాము ఈ విధంగా మాట్లాడుకోవాలి - మేము భగవంతునితో కలిసి పాత్రను అభినయిస్తున్నాము, మా పాత్ర ఎంత బాగుంది.

వరదానము:- స్నేహానికి రిటర్న్‌లో సమానతను అనుభవం చేసే సర్వ శక్తి సంపన్న భవ

ఏ పిల్లలైతే తండ్రి స్నేహంలో సదా ఇమిడి ఉంటారో, వారికి వారి స్నేహానికి రిటర్న్‌లో తండ్రి సమానంగా అయ్యే వరదానము ప్రాప్తిస్తుంది. ఎవరైతే సదా స్నేహయుక్తంగా మరియు యోగయుక్తంగా ఉంటారో, వారు స్వతహాగా సర్వశక్తులతో సంపన్నంగా అవుతారు. సర్వశక్తులు సదా తోడుగా ఉన్నట్లయితే విజయము తప్పక లభిస్తుంది. సర్వశక్తివంతుడైన తండ్రి నా సహచరుడు అని ఎవరికైతే స్మృతిలో ఉంటుందో, వారు ఎప్పుడూ ఏ విషయంలోనూ చలించరు.

స్లోగన్:- పురుషార్థి జీవితంలో ఎవరైతే సదా సంతుష్టంగా మరియు సంతోషంగా ఉంటారో, వారే అదృష్టవంతులు.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

ఈ సమయములో ఎటువంటి పరోపకారి గ్రూప్ కావాలంటే, వారు ఇచ్చే దాతలుగా ఉండాలి. సంపన్న రాజులు సదా ప్రజలకు ఇచ్చేవారిగా ఉంటారు. సంపన్న రాజుల చేయి ఎప్పుడూ కూడా తీసుకునేదిగా ఉండదు, ఇచ్చేదిగా ఉంటుంది. పిల్లలైన మీరైతే స్వర్గములో విశ్వ మహారాజులుగా అయ్యి దాతా రూపపు పాత్రను అభినయించేవారిగా ఉంటారు, కావున ఇప్పటి నుండి ఆ సంస్కారాన్ని స్వయంలో నింపుకోండి.

09-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - ఆత్మలందరూ అనంతమైన తండ్రి వద్ద చదువుకోరు కానీ వారితో కలిసి తప్పకుండా వెళ్తారని మీకు తెలుసు"

ప్రశ్న:- చక్రవర్తి రాజులుగా అయ్యే పిల్లలకు ఏ విషయము పట్ల చాలా-చాలా గౌరవముంటుంది?

జవాబు:- వారికి చదువు పట్ల చాలా గౌరవముంటుంది. ఎక్కడ ఉన్నా వారు తప్పకుండా చదువుకుంటారు. చదువుతో పాటు మిత్ర-సంబంధీకులతో యుక్తియుక్తంగా సంబంధాన్ని నిర్వర్తిస్తూ స్మృతిలో ఉండే అభ్యాసం చేస్తారు మరియు తండ్రిని స్మృతి చేసినట్లయితే శాంతిధామము-సుఖధామానికి వెళ్తారు అని అందరికీ సందేశాన్ని ఇస్తారు. ఈ శ్రీమతాన్ని పూర్తిగా అనుసరించే పిల్లలే చక్రవర్తులుగా అవుతారు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. వినాశనము జరగడము నిశ్చితము అని తెలుసుకొని పూర్తిగా శ్రీమతాన్ని అనుసరించాలి. స్మృతి బలంతో విశ్వ రాజ్యాధికారాన్ని తీసుకునే పురుషార్థం చేయాలి, తమ వెలిగి ఉన్న జ్యోతితో అందరి జ్యోతిని వెలిగించి సత్యమైన దీపావళిని జరుపుకోవాలి.
2. నింద-స్తుతి అన్నింటినీ సహనము చేస్తూ తండ్రి సమానంగా ప్రేమ సాగరులుగా అవ్వాలి. నడవడికను చాలా రాయల్‌గా ఉంచుకోవాలి. చాలా తక్కువగా మాట్లాడాలి.

వరదానము:- సమయానికి ప్రతి గుణము మరియు శక్తిని ఉపయోగించే అనుభవీ మూర్త భవ

బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత అనుభవము. ఒకవేళ ఒక్క గుణం లేక శక్తి యొక్క అనుభూతి లేకపోయినా ఎప్పుడో ఒకప్పుడు విఘ్నానికి వశమవుతారు. ఇప్పుడు అనుభూతి యొక్క కోర్సును ప్రారంభించండి. ప్రతి గుణము మరియు శక్తి రూపీ ఖజానాను ఉపయోగించండి. ఏ సమయంలో ఏ గుణము యొక్క అవసరముంటుందో, ఆ సమయంలో దాని స్వరూపంగా అవ్వండి. జ్ఞానము యొక్క రూపంలో బుద్ధి అనే లాకర్‌లో ఖజానాలను పెట్టకండి, వాటిని ఉపయోగించండి, అప్పుడే విజయులుగా అవ్వగలరు మరియు వాహ్ రే మై (వాహ్ నేను) అనే పాటను సదా పాడుతూ ఉంటారు.

స్లోగన్:- నాజూకుతనపు సంకల్పాలను సమాప్తం చేసి శక్తిశాలి సంకల్పాలను రచించేవారే డబల్ లైట్‌గా ఉంటారు.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

ఎవరైతే స్వయము పట్ల ఇచ్ఛా మాత్రం అవిద్యగా (కోరిక అంటే ఏమిటో తెలియనివారిగా) ఉంటారో, అఖండ దానులుగా ఉంటారో, వారే పరోపకారులు. ఏ విధముగా బాబా స్వయము యొక్క సమయాన్ని కూడా సేవకు కేటాయించారో, స్వయము నిర్మానులుగా అయ్యి పిల్లలకు గౌరవాన్ని ఇచ్చారో, ముందు పిల్లలు - పేరు పిల్లలకు, పని తండ్రిది, చేసిన పనికి వచ్చిన పేరు యొక్క ప్రాప్తిని కూడా త్యాగము చేసారో, పేరులో కూడా పరోపకారిగా అయ్యారో, అదే విధముగా ఫాలో ఫాదర్ చేయండి.

10-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మనసా-వాచా-కర్మణా ఎవరికీ దుఃఖమివ్వకండి, ఎప్పుడూ ఎవరిపైనా కోపం చేయకండి, ప్రేమ చాలా మధురమైనది, దీని ద్వారా ఎవరినైనా వశము చేసుకోగలరు"

ప్రశ్న:- ద్వి కిరీటధారులైన విశ్వ యజమానులుగా అయ్యేందుకు మరియు ది బెస్ట్ (అతి శ్రేష్ఠము) గా అయ్యేందుకు బాబా పిల్లలకు ఏ యుక్తిని తెలియజేస్తారు?

జవాబు:- దైవీ గుణాలను ధారణ చేసి చాలా-చాలా మధురంగా అవ్వండి. ఒకరినొకరు సోదర దృష్టితో లేక సోదరీ-సోదరుల దృష్టితో చూడండి. తమ పురుషార్థము ద్వారా స్వయానికి రాజ్యతిలకాన్ని దిద్దుకోండి. 2. స్వయంగా ఈశ్వరుడైన తండ్రి మిమ్మల్ని చదివిస్తున్నారు కావున చదువులో రెగ్యులర్ అవ్వండి, ఎంతగా చదువుతారో, చదివిస్తారో అంతగా మీ మ్యానర్స్ మెరుగుపడుతూ ఉంటాయి, అంతగా ది బెస్ట్ గా అవుతారు.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈశ్వరీయ సేవలో ఎప్పుడూ అలసిపోకూడదు, మంచి టీచరుగా అయ్యి తమ సమానంగా తయారుచేసే సేవను చేయాలి.
2. స్మృతి బలంతో ఆత్మను బంగారముగా తయారుచేసుకోవాలి, ఏ దేహధారి పట్ల మమకారము పెట్టుకోకూడదు.

వరదానము:- సైలెన్స్ శక్తి ద్వారా క్షణంలో ప్రతి సమస్యను పరిష్కరించే ఏకాంతవాసి భవ

ఎప్పుడైనా ఏదైనా కొత్త, శక్తిశాలి ఆవిష్కరణ చేసినప్పుడు దానిని అండర్‌గ్రౌండ్‌లో చేస్తారు. ఇక్కడ ఏకాంతవాసులుగా అవ్వడమే అండర్‌గ్రౌండ్‌గా అవ్వడము. ఏ మాత్రం సమయము లభించినా కార్య-వ్యవహారాలు చేస్తూ కూడా, వింటూ-వినిపిస్తూ, డైరెక్షన్‌లు ఇస్తూ కూడా ఈ దేహ ప్రపంచము మరియు దేహ భానము నుండి అతీతంగా సైలెన్స్ లోకి వెళ్ళిపోండి. ఈ అభ్యాసము మరియు అనుభవము చేసుకునే-చేయించే స్థితి ప్రతి సమస్యను పరిష్కరించగలదు. దీని ద్వారా ఒక్క క్షణంలో ఎవరికైనా శాంతి మరియు శక్తి యొక్క అనుభూతిని చేయించగలరు. ఎవరు ఎదురుగా వచ్చినా, వారు ఈ స్థితిలో సాక్షాత్కారము యొక్క అనుభవం చేస్తారు.

స్లోగన్:- వ్యర్థ సంకల్పాలు మరియు వికల్పాల నుండి ప్రక్కకు తప్పుకుని ఆత్మిక స్థితిలో ఉండడమే యోగయుక్తులుగా అవ్వడము.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

బ్రహ్మాబాబా పిల్లలను యజమానులుగా చేసారు మరియు స్వయాన్ని సేవాధారి రూపములో ఉంచారు. యజమానత్వపు గౌరవాన్ని కూడా ఇచ్చారు, ప్రతిష్టను కూడా ఇచ్చారు, పేరును కూడా ఇచ్చారు. ఎప్పుడూ తమ పేరును రానివ్వలేదు - ఎప్పుడూ 'నా పిల్లలు' అనేవారు. ఏ విధంగా బాబా తమ పేరు, ప్రతిష్ట, గౌరవము మొదలైనవన్నీ త్యాగము చేసారో, పరోపకారము చేసారో, పిల్లల సుఖమే తన సుఖముగా భావించారో, పిల్లల విస్మృతి కారణంగా ఏదైతే దుఃఖాన్ని అనుభవము చేసారో, ఆ దుఃఖము వారి దుఃఖంగా భావించారో, అదే విధంగా ఫాలో ఫాదర్ చేసి పరోపకార భావనతో సంపన్నంగా అవ్వండి, అప్పుడు విశ్వ కళ్యాణ కార్యము సంపన్నమవుతుంది.

11-10-26 ప్రాతఃమురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-18-01-2012 మధువనం

"సేవలతోపాటు ఒకరికొకరు సహయోగులుగా అయ్యి తీవ్ర పురుషార్థపు అలను వ్యాపింపజేయండి, మనసును జయించేవారిగా అయ్యి ఆత్మలకు మనసా సేవను చేయండి"

- ఈరోజు విశేషంగా స్నేహ దివసము. నలువైపులా ఉన్న పిల్లలు స్నేహ స్వరూపంతో మిలనము జరుపుకుంటున్నారు.
- బ్రహ్మా బాబా జీవిస్తూనే ఫరిశ్తా స్వరూపాన్ని చూపించారు. సదా నిశ్చింత చక్రవర్తిగా ఉన్నారు. అదే విధంగా పిల్లలైన మీరు కూడా ఇప్పుడు బాబా సమానంగా నిశ్చింత చక్రవర్తులుగా, ఫరిశ్తాలుగా అవ్వవలసిందే.
- ఇప్పుడు సమయమనుసారంగా ఎంతైతే సేవ యొక్క ఉల్లాస-ఉత్సాహాలు ప్రాక్టికల్‌గా ఉన్నాయో, అంతే ఉత్సాహము తీవ్ర పురుషార్థులుగా అవ్వడంలో మరియు తయారు చెయ్యడంలో, సంపన్నంగా అవ్వడంలో మరియు తయారుచెయ్యడంలో ఉండాలి. ఇప్పుడు ఈ పాయింటు ఆధారంగా ఇప్పుడు స్వయము కూడా ఉల్లాస-ఉత్సాహాలలో ఉండండి మరియు వాయుమండలంలో కూడా ఉల్లాస-ఉత్సాహాలను నింపండి.
- బాప్‌దాదా ఏ హోమ్‌వర్కును ఇవ్వాలనుకుంటున్నారంటే - ఈ రెండు నెలలు పిల్లలు ప్రతి ఒక్కరూ మనసులోని వ్యర్థ సంకల్పాలు మరియు వ్యర్థ సమయాన్ని పొదుపు చేసేందుకు స్వయము కోసం ఒక విధిని తయారుచేసుకోండి. ఈ రెండు నెలలు ప్రతి ఒక్కరూ తమ చార్టును పెట్టుకోండి - వ్యర్థ సమయము, వ్యర్థ సంకల్పాలను ఎంత కంట్రోల్ చేసాను? ఇప్పుడు సమయమనుసారంగా మీరందరూ మనసా శక్తి ద్వారా ఆత్మలకు మనసా సేవను చేసే సమయమిది. దీనికోసం సదా మనసుపై అటెన్షన్ పెట్టడము అవసరము.
- ఇప్పుడు కర్మాతీతులుగా అవ్వాలి, సమయము సమీపిస్తుంది. నడుస్తూ-తిరుగుతూ స్వరాజ్య అధికారులుగా అవ్వవలసిందే. ఈ సంస్కారాలు బ్రాహ్మణ పిల్లలైన మీవే. డబల్ రాజ్యము, స్వరాజ్యము మరియు భవిష్యత్తులో విశ్వ రాజ్యము.

వరదానము:- స్వమానమనే సీటుపై స్థితులై మాయను సరెండర్ చేయించే శ్రేష్ఠ స్వమానధారి భవ

సంగమయుగము యొక్క అన్నింటికన్నా శ్రేష్ఠమైన స్వమానము - మాస్టర్ సర్వశక్తివాన్ అన్న స్మృతిలో ఉండడం. ఎలాగైతే ఎవరైనా పెద్ద ఆఫీసరు లేక రాజు స్వమానమనే సీటుపై స్థితులైనట్లయితే ఇతరులు కూడా వారికి గౌరవాన్ని ఇస్తారు, ఒకవేళ వారు స్వయము సీటుపై లేకపోతే వారి ఆర్డరును ఎవ్వరూ స్వీకరించరు, అదే విధముగా మీరు కూడా స్వమానధారులుగా అయి మీ శ్రేష్ఠ స్వమానమనే సీటుపై సెట్ అయి ఉన్నట్లయితే మాయ మీ ఎదురుగా సరెండర్ అయిపోతుంది.

స్లోగన్:- సాక్షి స్థితిలో ఉంటూ హృదయాభిరాముని తోడును అనుభవం చేసేవారే లవలీన ఆత్మలు.

అవ్యక్త ప్రేరణలు

పరోపకార భావనతో సంపన్నులుగా అయి అపకారికి కూడా ఉపకారము చేయండి

అపకారులకు కూడా ఉపకారము చెయ్యటము, ఇదే జ్ఞాన స్వరూప ఆత్మల కర్తవ్యము. బాబా, నిందను కూడా కళ్యాణకారీ దృష్టితో చూసారు. ఉపకారులకు ఉపకారము చెయ్యటమనేది ప్రపంచములోని వారు కూడా చేస్తారు, భక్తాత్మలు కూడా చేస్తారు కానీ జ్ఞాన స్వరూప ఆత్మ అంటే అర్థం సర్వుల పట్ల కళ్యాణ భావన ఉండటము, అకళ్యాణ భావన సంకల్పములో కూడా ఉండకూడదు. అపకారులకు కూడా ఉపకారము చేయాలి, అప్పుడు విశ్వ కళ్యాణకారులు అని అంటారు.